TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 08 సోమవారం, ఫిబ్రవరి 02, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# కేంద్ర బడ్జెట్ 2026

## పన్ను చెల్లింపుదారులకు లభించని ఊరట పది కీలక అంశాలివే



**న్యూ ఢిల్లీ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో బడ్జెట్ 2026 ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్‌లోకి పది కీలకాంశాలివి.

1. ఈసారి టాక్స్ పేయర్లకు పెద్దగా ఊరట లభించలేదు. ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్న కొత్త పన్నుల్లో ఏవైనా పన్ను మినహాయింపులు, కోతలు ఉండొచ్చని భావించినా.. బడ్జెట్‌లో అలాంటి వేమీ ప్రకటించలేదు. అయితే, దేశంలో పెట్టుబడులు పెట్టి, క్లౌడ్ సర్వీసెస్ అందించే డాటా సెంటర్లకు మాత్రం సరళమైన పన్ను విధించారు.దీనిప్రకారం 2047 వరకు టాక్స్ హాలిడే ఉంటుంది.

2. కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు సీతారామన్. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అలాగే, అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో 7 కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి.

3. కొత్తగా వచ్చే టెక్నాలజీలపై సమీక్ష జరిపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు. సెమీ కండక్టర్ల తయారీ సహా, ఇతర సేవారంగాలకు ప్రోత్సాహకంగా ఐదేళ్లలో రూ.40,000 కోట్లు కేటాయిస్తారు.4. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను సైన్యానికి రూ.2.19 లక్షల కోట్లు కేటాయిస్తారు. ఇది గత ఏడాదికంటే 21.84 శాతం అదనం. మొత్తం రక్షణ రంగానికి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించారు. ఇది మన జీడీపీలో 11 శాతం.5. వేగంగా, స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు తయారీ రంగం, ఇతర చిన్న పరిశ్రమలు వంటి ఆరు కీలక రంగాకు ప్రోత్సాహం అందిస్తారు. ఇండియాను బయో గ్లోబల్ ఫార్మా హబ్‌గా మార్చేందుకు బయో ఫార్మశక్తిమిషన్‌పేరుతో ఐదేళ్లలోరూ.10,000కోట్లు కేటాయిస్తారు.

6. మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేసి వస్త్ర తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తారు. ఖాదీ, చేతి కళా ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు మహాత్మా గాంధీ గ్రామ సమాజ్ పథకాన్ని అమలు చేస్తారు.7. బ్యాంకింగ్ రంగాన్ని సమీక్షించేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. అలాగే విదేశీ మారక వ్యవస్థను ప్రోత్సహించేందుకు, భారతీయ ఈక్విటీలలో విదేశీయులు పెట్టుబడులు పెట్టేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తారు.

8. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాలకు ఏడు హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తారు. ఇందులో హైదరాబాద్‌కు సంబంధించి రెండు రైళ్లు నడుస్తాయి.ఒకటి చెన్నై, రెండోది పుణే.

9. రేర్ ఎర్త్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు) కోసం చైనా వంటి దేశాలపై ఆధారపడకుండా నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తారు. తమిళనాడు, ఏపీ, కేరళ, ఒడిశాలో ఈ కారిడార్లు ఏర్పాటవుతాయి.

10. మెడికల్ టూరిజంను ప్రోత్సహించేందుకు ప్రత్యేక హబ్స్ ఏర్పాటు చేస్తారు. దీనిలో భాగంగా ఆయుష్ కేంద్రాల పేరుతో ఐదు మెడికల్ హబ్స్ ఏర్పాటు చేస్తారు.

## ఇప్పుడు కాదు అప్పుడు మాట్లాడతా



**న్యూ ఢిల్లీ :**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై (దీబఒస్త్రవ్ 2026-27) ప్రస్తుతానికి తాను మాట్లాడనని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం పార్లమెంట్ వేదికగా స్పందిస్తానని చెప్పారు. 'బడ్జెట్‌పై రేపు మాట్లాడతాను. పార్లమెంట్ వేదికగా స్పందిస్తాను' అని విలేక రులు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం బడ్జెట్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది. బడ్జెట్ నిస్సారంగా ఉందని కామెంట్ చేసింది. 'బడ్జెట్ మొత్తాన్ని ఇంకా చదవాల్సి ఉన్నప్పటికీ 90 నిమిషాల బడ్జెట్ ప్రసంగాన్ని గమనిస్తే ఇది అంచనాలను అసలేమాత్రం అందుకోలేదనే చెప్పాలి. పూర్తి నిస్సారంగా ఉంది. బడ్జెట్‌లో పారదర్శకత లోపించింది. ముఖ్య పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై స్పష్టత లేదు' అని కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ విమర్శించారు.అంతకుముందు, మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రసంగిస్తూ బడ్జెట్‌ను సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రభుత్వం తన బాధ్యతలన్నిటినీ నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ దేశం ఆర్థిక క్రమశిక్షణతో సుస్థిరాభివృద్ధి బాటలో సాగుతోందని అన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.1కోటి ఆర్థికసాయం

### - ప్రభుత్వం ప్రకటన



**నిజామాబాద్:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య(25) కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. రూ.కోటి నగదు, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ కొలువు ఇవ్వనున్నట్లుగా మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో గాజుల సౌమ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎక్సైజ్ విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఆయుధాలను సమకూర్చుతామని జూపల్లి కృష్ణారావు చెప్పారు.నిజామాబాద్‌లో జనవరి 23వ తేదీన అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు తన ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సౌమ్య ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ రవాణాదారులు ఆమెను వాహనంతో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఆమెకు తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో సౌమ్యకు చికిత్స అందించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె శనివారం రాత్రి కన్నుమూశారు.సౌమ్య మృతి పట్ల సీఎం రేవంత్ సంతాపం : ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతిపట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి కారణమైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారు.ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుంది : గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా అక్రమ గంజాయి రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో ఆమె ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన సౌమ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని, ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య సమాజానికి మచ్చగా మిగులుతాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## కలలో కూడా అనుకోలేదు కేసీఆర్ భావోద్వేగం

- 'రాష్ట్ర సాధన కోసం వ్యూహ రచన చేసిన గదిలోనే..
- విచారణ ఎదుర్కోవడం దురదృష్టకరం'. కేసీఆర్ ఆవేదన
- కేసీఆర్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఆన్ కెమెరా విచారణ జరుగుతోంది. అయితే, సిట్ విచారణకు ముందు పార్టీ నాయకులతో లంచ్ మీట్‌లో పాల్గొన్నారు కేసీఆర్. ఈ సందర్భంగా గులాబీ బాస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నందినగర్ నివాసం నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశానని.. ఉద్యమ రచన చేసిన ఈ ఇంటి గదిలోనే విచారణ ఎదురుకోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపానని అన్నారు. ఇదే గదిలో ఎంతో మందితో చర్చలు జరిపానని.. అలాగే ఈ గదిలోనే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వ్యూహ రచన చేశామని ఆనాటి సంగతులను గుర్తుచేసుకున్నారు మాజీ ముఖ్యమంతి. ఇప్పుడు ఇదే గదిలో విచారణను ఎదుర్కోవడం దురదృష్టకరమంటూ పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారుకాగా.. నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను ఐదుగురు సభ్యుల సిట్ బృందం ప్రశ్నిస్తోంది. భవనంలోని రెండో ఫ్లోర్‌లో విచారణ జరుగుతోంది. విచారణ నేపథ్యంలో నందినగర్ నివాసం పరిసరాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావును సిట్ విచారించి, స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎక్కడికక్కడ వారిని అడ్డుకుని అరెస్ట్‌లు చేశారు.

## ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్



### - సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహణ

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతాయని, అందుకు 1,440 కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. అన్నీ ప్రాక్టికల్ కేంద్రాల్లో 6 నుంచి 8 సీసీ కెమెరాల చొప్పున ఏర్పాటు చేస్తామని, ఇంటర్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో అధికారులతో కలిసి ఆయన శనివారం విలేకరుల సమావే ంలో మాట్లాడారు.ఎంపీసీ విద్యార్థులు 2,74,007 మంది, బైపీసీ విద్యార్థులు 1,33,415 మంది ప్రాక్టికల్స్‌కు హాజరవుతారని కృష్ణ ఆదిత్య అన్నారు. వారితో పాటు ఒకేషనల్ విద్యార్థులు మరో 1,18,770 మంది (ప్రథమ, ద్వితీయ)

## 140 కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం. బడ్జెట్‌పై ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ (2026)పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఇది చరిత్రాత్మక బడ్జెట్ అని అభివర్ణించారు. మహిళలో పెరుగుతున్న సాధికారత, దేశంలో అవకాశాల విస్తరణను బడ్జెట్ ప్రతిబింబిస్తోందని అన్నారు. వరుసగా తొమ్మిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక మహిళా ఆర్థిక మంత్రిగా అరుదైన రికార్డును నిర్మలా సీతారామన్ సొంతం చేసుకున్నారని అన్నారు. ఈ బడ్జెట్ 'పుష్కలమైన అవకాశాలకు హైవే' అని ప్రశంసించారు. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను వాస్తవరూపంలోకి తీసుకు వచ్చేలా భారతదేశ ఉజ్వల భవితకు గట్టి పునాదిని వేసిందని అన్నారు.కొత్త రికార్డు.. కొత్త ధీమా'ఇవాల్టి బడ్జెట్ చరిత్రాత్మకం. దేశంలోని మహిళా సాధికారతను ప్రతిబింబిస్తోంది. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు' అని మోదీ అన్నారు. సుదీర్ఘ లక్ష్యాల ఆవశ్యతను వివరిస్తూ, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదని, సాధ్యమైన త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షగా ఉందని చెప్పారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలబడేందుకు 2026 బడ్జెట్ పటిష్టమైన పునాదిని వేసిందని అన్నారు. వేగానికి ఊతమిచ్చేలా ఉందని అన్నారు.మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ వేగానికి ఊతమిచ్చే రోడ్‌మ్యాప్ ఈ బడ్జెట్ అని, కొత్త, రైజింగ్ ఇండస్ట్రీస్, సన్‌రైజ్ సెక్టార్లకు గట్టి సపోర్ట్ ఇస్తోందని మోదీ అన్నారు. ఇది అసాధారణని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా విశ్వసనీయమైన, ప్రపంచ ప్రజాస్వామ్య భాగస్వామిగా, విశ్వసనీయ క్వాలిటీ సప్లయిర్‌గా ఇండియా పాత్ర గణనీయంగా పెరుగుతోందన్నారు. భారతదేశం ఇటీవల కుదుర్చుకున్న 'మదర్ ఆఫ్ డీల్స్' ప్రయోజనాలు దేశ యువతకు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు దక్కుతాయని అన్నారు. ఆ దిశగా ఈ బడ్జెట్‌లో కీలకమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## కక్షసాధింపు ఆలోచనే లేదు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు.. కేసీఆర్‌పై కక్షపూరిత చర్యగా బీఆర్ఎస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. 'ప్రభుత్వానికి ఎవరి మీద కక్షసాధింపు ఆలోచన లేదు, ఎవరైనా కక్షసాధింపు అనుకుంటే వారి అభిప్రాయం మాత్రమే. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. విచారణ ప్రక్రియపై నేను కామెంట్ చేయను.. కామెంట్ చేస్తే ఎంక్వైరీపై ప్రభావం పడుతుంది. విచారణ పూర్తయ్యాక.. ఫోన్ ట్యాపింగ్ ఎందుకు చేశారు? ఎవరి కోసం చేశారో తెలుస్తుంది. ఉగ్రవాద నిర్మూలన కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్ కొందరు వ్యక్తులపై చేశారు. కొందరు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరుగుతోంది' అని అన్నారు.బడ్జెట్‌లో అన్యాయం జరిగింది..కేంద్ర బడ్జెట్‌పై భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ..'ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రసిద్ధి. కానీ, బయోఫార్మాలో తెలంగాణకు అవకాశం ఇవ్వలేదు. కేంద్ర బడ్జెట్‌లో ఫార్మా హబ్, క్రీడా శాఖల్లో తెలంగాణకు అన్యాయం జరిగింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు భారీ కేటాయింపులు ఉంటాయని ఎంతో ఆశించాం, సీఎం, నేను ప్రధానికి అనేక విజ్ఞప్తులు ఇచ్చాం. అవన్నీ పట్టించుకోలేదు, తెలంగాణ ఏం తప్పు చేసిందని బడ్జెట్ లో అన్యాయం చేశారు టూరిజం ప్యాకేజీలో తెలంగాణను పెట్టకపోవడం బాధాకరం. సెమీ కండక్టర్ రంగంలో తెలంగాణకు మొండిచేయి చూపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమాన్ని కేంద్రం విస్మరించింది. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారు. ఖీ=దీవీ పరిధిని 4 శాతానికి పెంచాలని అడిగాం. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని పార్టీలకు అతీతంగా ఎంపీలు పార్లమెంట్‌లో ప్రశ్నించాలని కోరుతున్నా' అని భట్టి విక్రమార్క అన్నారు.

## చంద్రబాబు పాత్ర లేదు స్కిల్ కేసులో ఈడీ క్లారిటీ




**అమరావతి, ఫిబ్రవరి 1:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్లీన్ చిట్ ఇచ్చింది. రెండు రోజుల క్రితం విశాఖపట్నంలోని కోర్టులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఈ కేసులో చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్‌లో చంద్రబాబు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు.2023 సంవత్సరంలో ఈ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి.. దాదాపు 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచింది జగన్ ప్రభుత్వం. అయితే, ఆంధ్రప్రదేశ్ సీఐడీ ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబుకు ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసి, విజయవాడ ఏసీబీ కోర్టులో కేసును విత్‌డ్రా చేసుకుంది. తాజాగా ఈడీ కూడా తమ దర్యాప్తులో చంద్రబాబు పాత్ర లేదని స్పష్టం చేసింది. ఈ కేసులో మిగతా వ్యక్తుల పాత్రపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసింది.ఈ కేసులో ప్రభుత్వం నుంచి 10 శాతం నిధులు తీసుకుని వాటిని షెల్ కంపెనీల ద్వారా మళ్లించి పన్ను ఎగవేతకు పాల్పడ్డారని డిజైన్ టెక్, సిమెన్స్ కంపెనీల అధికారులపై కేసులు నమోదయ్యాయి. వీరిపైనే ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది ఈడీ. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత ప్రభుత్వానికి ఏం సంబంధం ఉంటుందని అప్పట్లోనే టీడీపీ నేతలు ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# అద్వాన్నపు రహదారిపై ప్రయాణం సాగేదెలా

- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మండల పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై రహదారి కంకర తేలి అడుగుకో గుంత,గజానికో గొయ్యితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.జక్లేర్ చెరువు కట్టపై నిరంతరం అనేక రకాల వాహనాలు తిరుగుతుంటాయని రోడ్డు ఇలా ఉంటే ప్రయాణికులకు ప్రయాణం సాగేదెలా అని ఆయన అధికారులను ,ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు.ఈ రహదారిపై అటు అంతరాష్ట్ర రహదారి నుంచి హైదరాబాద్,పాలమూరు తో పాటు మక్తల్,రాయచూరు, వనపర్తి,గద్వాల ఇటు ఊట్కూర్,పెద్ద జట్రం,ధన్వాడ,నారాయణపేట,గుర్మిట్కల్ తో పాటు వివిధ ప్రాంతాలకు వాహనాలు వెళుతుంటాయని ముఖ్యంగా బిజ్వార్ లోని త్రిశక్తి పీఠం అంబాత్రేయ క్షేత్రానికి ప్రతి మంగళ,శుక్రవారాలతో పాటు అమావాస్య,పౌర్ణమి అని తేడా లేకుండా నిరంతరం వందల వాహనాలు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వివిధ రకాల వాహనాలతో పాటు ఆటోలలో కూడా రాత్రి సమయాలలో వస్తుంటారని పొరపాటున రాత్రి సమయాలలో ఏమైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని తెలిపారు.ఇలాంటి రోడ్డును సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు ఎన్నడూ చూసింది లేదని ఆయన విమర్శించారు.తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని రహదారికి మరమ్మతులు చేపట్టి వాహనాల రాకపోకల ఇబ్బందులు తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ నోటీసులు అందజేసిన విషయంపై రోడ్డుపై పడుకొని.మాజీ ఎమ్మెల్యే. నిరసన.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు అందజేసిన విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నారాయణపేట జిల్లా కృష్ణ మండలం తైరోడ్ ప్రధాన కోడలిలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టాయిఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు దానిని దాచి పెట్టారు.దీంతో ఆగ్రామ్ చెందిన మాజీ ఎమ్మెల్యే నడిరోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ ఇచ్చేవరకు లేచేది లేదని భీష్మించారు.స్థానిక సీఐ రామ్ లాల్,ఎస్సై నవీద్ లు ఎంత బుజ్జగించినప్పటికీ మాట వినలేదు.చివరికి బిఆర్ఎస్ శ్రేణులు మరో దిష్టిబొమ్మను అప్పటికప్పుడు తీసుకొచి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పెద్ద దొంగ అని ఏ హామీని నెరవేర్చలేదని కెసిఆర్ ని ఎప్పటికీ ఎవరు ఏం చేయలేరని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే నడిరోడ్డుపై పడుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మానవ హక్కుల్లో సమానత్వమే బలమైన పునాది.

- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.



**సంగారెడ్డి,ఫిబ్రవరి 01,మన మహతి న్యూస్:**సమాజ అభివృద్ధికి మానవ హక్కుల్లో సమానత్వం బలమైన పునాదిగా నిలుస్తుందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ నవోదయ సిద్ధార్థ అన్నారు.ఆదివారం సంగారెడ్డి జిల్లాలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను జిల్లా సంస్థ భాధ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నవోదయ సిద్ధార్థ మాట్లాడుతూ, ప్రతి పౌరుడిని కులం, మతం, లింగం, ఆర్థిక స్థితి వంటి భేదాలు లేకుండా సమానంగా చూడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును ప్రజలంతా పూర్తిగా అవగాహన చేసుకొని, ఆచరణలో పాటించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, రాష్ట్ర నాయకులు కుమార్, ఆనంద్, రవీందర్ గౌడ్, జర్నప్ప, జగన్ మోహన్, మల్లేశం, గాలిరెడ్డి పాల్గొన్నారు.

# పవన్ బాడిగర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు

మీ జీవితం ఆనందంతో, ఆరోగ్యంతో, విజయాలతో నిండి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. మీరు చేపట్టే ప్రతి ప్రయత్నం విజయవంతం కావాలి. దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని ఆకాంక్షిస్తూ.మీకు మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.



# నాగారం 'ఆర్టిసి కాలనీ' లో నిబంధనల వినాశనం!

- అనుమతి 'స్టిల్ట్ ం 2'.. అక్రమం 'పెంట్ హౌస్'.. టౌన్ ప్లానింగ్ అధికారులది కుంభకర్ణ నిద్ర!
- నిర్మాణాల్లో ఇష్టారాజ్యం.. ముడుపుల మత్తులో యంత్రాంగం







**మన మహతి / మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం ఫిబ్రవరి 01 ( ప్రతినిధి):**అది విద్యావంతులు, ఉద్యోగులు నివసించే గౌరవప్రదమైన నాగారం ఆర్టిసి కాలనీ. కానీ అక్కడ ఇప్పుడు చట్టం చుట్టమైంది. భవన నిర్మాణ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ఈ ప్రాంతంలో టౌన్ ప్లానింగ్ అధికారుల కళ్లముందే అక్రమ కట్టడాల జాతర సాగుతోంది. పర్మిషన్ స్టిల్ట్ ం 2.. నిర్మాణం మాత్రం అన్‌లిమిటెడ్! కాగితం మీద 'స్టిల్ట్ ప్లస్ టు' అని అనుమతి తీసుకుంటారు. తీరా పని మొదలయ్యాక స్లాబుల మీద స్లాబులు లేస్తూనే ఉంటాయి. అగ్నిప్రమాదం జరిగితే కనీసం మనిషి దూరే సందు లేకుండా గాల్లోకి మేడలు కడుతున్నారు. క్రేజీగా మారిన 'పెంట్ హౌస్' అక్రమాలు: ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ.. పైన ఒక చిన్న షెడ్డు వేస్తామని చెప్పి, ఏకంగా రాజభవనం లాంటి పెంట్ హౌస్ లను నిర్మిస్తున్నారు. సెట్ బ్యాక్ లు లేవు, సేఫ్టీ రూల్స్ లేవు.. కేవలం అద్దెల వేటలో కాలనీని కాంక్రీట్ జంగిల్ గా మారుస్తున్నారు.

మామూళ్ల మాయాజాలం:

చిన్న ఇంటికి గోడ కడితేనే నోటీసులతో హల్చల్ చేసే టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంత పెద్ద అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా 'మౌన ముద్ర' వేయడం వెనుక రహస్యం ఏమిటి? "పైకి కనిపిస్తున్నవి బిల్డింగులు కాదు.. అధికారుల జేబులు నింపే ఏటీఎంలు" అని స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు. రోడ్లే పార్కింగ్ స్థలాలు: గ్రౌండ్ ఫ్లోర్ లో పార్కింగ్ ఇవ్వకపోవడంతో వాహనాలన్నీ రోడ్లపైనే.. ట్రాఫిక్ కు నరకప్రాయం. డ్రైనేజీ ఉక్కిరిబిక్కిరి: పది మంది ఉండాల్సిన చోట ముప్పై మంది ఉంటుండటంతో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తం. ముంచుకొస్తున్న ప్రమాదాలు: కనీస నాణ్యత, ఇంజనీరింగ్ పర్యవేక్షణ లేని ఈ అదనపు అంతస్తులు ఎప్పుడు కుప్పకూలుతాయోనని భయం.ఇప్పటికైనా మేల్కొంటారా?అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న 'పెద్దల' చేతివాటాన్ని అరికట్టాలి. ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేసి, నిబంధనలు ఉల్లంఘించిన భవనాలను కూల్చివేయడమే కాకుండా, విధి నిర్వహణలో విఫలమైన అధికారులను సస్పెండ్ చేయాలని ఆర్టిసి కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# జనసేన పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీఫామ్ అందజేత

- జనసేన పార్టీ ఇంచార్జ్. డాక్టర్ మణికంఠ గౌడ్



**మన మహతి న్యూస్ ప్రతినిధి.**నారాయణపేట మున్సిపాలిటీ మరియు మక్తల్ మున్సిపాలిటీ లో జనసేనపార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థులకు రాష్ట్ర యువజన విభాగం సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో రాష్ట్ర నాయకులు ఉమ్మడి మహబూబ్ నగర్ మున్సిపల్ ఎలక్షన్ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అభ్యర్థులకు బీ ఫారం లు అందజేశారుమక్తల్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చేతుల మీద జనసేన పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు బి ఫామ్ అందజేత.నామినేషన్ల పర్వము ముగిశాక మొదటిసారి మక్తల్ మున్సిపాలిటీలో జనసేన పార్టీ తరపున బరిలో దిగుతున్న ముగ్గురు అభ్యర్థులకు పార్టీ తరపున దిశా నిర్దేశం చేస్తూ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీలో ముగ్గురు అభ్యర్థులకు అవకాశం ఇచ్చామని, నారాయణపేట జిల్లా కేంద్రంలో నలుగురికి అవకాశం ఇచ్చామని తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయాలని, యువకులకి అవకాశం ఇవ్వాలని పార్టీ కొరకు నిజాయితీగా, నీబద్ధతతో పనిచేసే యువ నాయకులకు అవకాశం కల్పిస్తామని మక్తల్ మరియు నారాయణపేట జిల్లా, యావత్తు తెలంగాణ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ కి అభిమానులతో పాటు పార్టీ నాయకుల మరియు కార్యకర్తల బలం ఉందని పోటీ చేసే అభ్యర్థులు వార్డు సమస్యలపై దృష్టి సారించి వార్డు సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు కొనసాగాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జనసేన పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారం అందిస్తామని, ప్రచారంలో మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, నాయకులు ముందుండి నడిపిస్తారని ప్రజా సమస్యలపై పోరాడుతూ అందరూ కలిసిమెలిసి పార్టీ బలోపేతం చేస్తూ గెలుపే ధీమాగా ముందుకు సాగాలని కోరారు. రాష్ట్ర యువజన విభాగం కమిటీ సభ్యులు మక్తల్ నియోజక వర్గఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల నాయకుల సహకారంతో ముందుండి బాధ్యతపరంగా ప్రజ క్షేత్రంలోకి వెళతానని మక్తల్ పట్టణ ప్రజలు జనసేన అభ్యర్థులకు ఆశీర్వదించాలని కోరారు.

# తెలంగాణలో కేసీఆర్ రాజ్యాంగం ముగిసింది ఇప్పుడు నడుస్తున్నది అంబేద్కర్ రాజ్యాంగం

- సిఎల్పీ కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్




మంత్రి వాకిటి శ్రీహరి పాయింట్స్తెలంగాణలో కేసీఆర్ రాజ్యాంగం ముగిసింది.కేసీఆర్ కు నిబద్ధత, నిజాయితీ ఉంటే కడిగిన ముత్యంలా బయటకు రండినీ సొంత కూతురు ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించిందిధరణి పెట్టి భూములు, రియల్ ఎస్టేట్ వ్యవస్థను ఆగమాగం చేసింది నిజం కదా ?రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యం నడుస్తుందని అనుకుంటున్నారు. ఇప్పుడు నడుస్తుంది అంబేద్కర్ రాజ్యాంగమే.అసెంబ్లీ, పార్లమెంట్, సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పిన ఆ పార్టీ నేతలు మారడం లేదు.ఫోన్ ట్యాపింగ్ అనేది చిన్న విషయం కాదు! ఇది దొంగతనాల కంటే, హత్యల కంటే కూడా ప్రమాదకరమైన నేరం.ఇదీ నేరుగా ప్రజాస్వామ్యంపై దాడి..! ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛపై జరిగిన ఘోరమైన దాడి.తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ దేశంలోనే అత్యంత దుర్మార్గమైన చర్య. ఈ చర్య వల్ల తెలంగాణ ప్రతిష్ట దేశవ్యాప్తంగా దిగజారింది.మొదట ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు కక్షసాధింపు కోసం కాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, మంత్రులకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్.పైగానీ, ఆయన కుటుంబ సభ్యులపైగానీ వ్యక్తిగత కక్ష సాధించాలనే ఉద్దేశం లేదు. ఇదీ పూర్తిగా చట్టబద్ధమైన విచారణ. నిజం బయటకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.ఎస్ ఐ బి కార్యాలయంలో పరికరాలు మాయం కావడం, ఫైళ్లను ధ్వంసం చేయడంపై అడిషనల్ ఎస్పీ ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. పంజాగుట్ట పోలీసుల విచారణలో హార్ట్ డిస్కలను కట్టర్లతో కట్ చేసి కొన్నింటిని కొన్నింటిని మూసీలో, మరికొన్నింటిని అడవుల్లో పడేశారన్న విషయం బయట పడింది. ఇవి ఆరోపణలు కావు..పోలీసుల విచారణలో బయటపడ్డ నిజాలు. ఈ స్టాయిలో ఆధారాలు లభించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్-ఎస్ ఐ టీ ఏర్పాటు చేసింది. దేశ భద్రత కోసం, ఉగ్రవాదాన్ని అడ్డుకోవడం కోసం ఫోన్ ట్యాపింగ్. ఇక్కడ ఫోన్ ట్యాపింగ్ చేసింది వేరు..! కానీ తెలంగాణలో జరిగింది ఏమిటి..?సామాన్య ప్రజల ఫోన్లు, వ్యాపారుల ఫోన్లు, జర్నలిస్టుల ఫోన్లు, సినీనటుల ఫోన్లు, చివరికి భార్యభర్తల ఫోన్లు ట్యాప్ చేయడం ఎంత నీచమైన చర్య?ఇది రాజ్యాంగ విరుద్ధం. ఇదీ ప్రజల ప్రైవసీపై చేసిన నేరం. తప్పు చేయకపోతే డిసెంబర్ 4న ఎస్ ఐ బి ఆఫీసులో సీసీ కెమెరాలు ఎందుకు ఆఫ్ చేశారు? 42 హార్డ్ డిస్కలను ఎందుకు ధ్వంసం చేశారు? వందల ఫైళ్లను ఎందుకు నాశనం చేశారు ?ముఖ్యమంత్రి అనుమతి లేకుండా ఇజ్రాయెల్ నుంచి పరికరాలు తెచ్చి ఇంత పెద్ద ఎత్తున ఫోన్ ట్యాపింగ్ చేయడం సాధ్యమా? ఈ ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి.ఎంత పెద్ద నాయకుడైనా చట్టానికి అతీతుడు కాదు..జయలలిత, లాలూప్రసాద్, యడ్యూరప్ప వంటి నేతలపై కేసులు నమోదు అయ్యాయి. వారు చట్టాన్ని గౌరవించి విచానరణను ఎదుర్కొన్నారు. దేశంలో విచారణలు చేసినట్లే రాష్ట్రంలో విచారణ చేస్తున్నారు. బీఆర్ఎస్ ఓడిపోయింది కాబట్టే పరికరాలను ధ్వంసం చేశారు. అదే వారు గెలిచుంటే ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతూనే ఉండేది.తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారు.అదీ తెలంగాణ ఓటమి కాదు! తెలంగాణ ఆత్మ విజయం! ప్రజల స్వేచ్ఛను, గౌరవాన్ని కాపాడటానికే ఈ విచారణ జరుగుతుంది. ఎంతటి వారైనా చట్టాన్ని గౌరవించాల్సిందే.

# ద్వారక ఎంక్లేవ్‌లో 'బిల్డర్ల' బరితెగింపు!

**- నోటీసులను బుట్టదాఖలు చేస్తూ అక్రమ నిర్మాణాల జోరు**

**- 'స్టిల్ట్+2' అనుమతితో 'జి+2' కట్టడాలు.. యంత్రాంగంపై విమర్శలు**





**మన మహతి న్యూస్ మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడ, ఫిబ్రవరి 01** కీసర సర్కిల్ దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చిర్యాల, ద్వారక ఎంక్లేవ్‌లో బిల్డర్ల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ప్రభుత్వ నిబంధనలను, మున్సిపల్ నోటీసులను బేఖాతర్ చేస్తూ అక్రమ కట్టడాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నామమాత్రపు నోటీసులతో చేతులు దులుపుకుంటుండటంతో, బిల్డర్లు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి.

చట్టాలంటే లెక్కే లేదు!ద్వారక ఎంక్లేవ్‌లో వెలుస్తున్న పలు భవనాలకు 'స్టిల్ట్ ప్లస్ టూ' అంటే కేవలం పార్కింగ్‌తో కూడిన రెండు అంతస్తులకే అనుమతి ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో బిల్డర్లు పార్కింగ్ కోసం కేటాయించిన 'స్టిల్ట్' స్థలాన్ని సైతం నివాస గదులుగా మార్చేసి, ఏకంగా 'జి ప్లస్ టూ' తరహాలో అదనపు కట్టడాలు చేపట్టారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం వదలాల్సిన సెట్ బ్యాక్‌లను సైతం గాలికి వదిలేసి, రోడ్లను ఆక్రమిస్తూ స్లాబులు వేస్తున్నారు.

**నోటీసులు ఇచ్చినా ఆగని పనులు!**

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో అధికారులు గతంలో నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఆ నోటీసులను బిల్డర్లు కనీసం లెక్కచేయడం లేదు. నోటీసులు అందిన తర్వాత పనులు ఆపాల్సింది పోయి, మరింత వేగంగా నిర్మాణాలను పూర్తి చేయడం బిల్డర్ల బరితెగింపునకు అద్దం పడుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే బిల్డర్లు ఇంతగా రెచ్చిపోతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

ప్రమాదపు అంచున కాలనీ సౌకర్యాలు:

**పార్కింగ్ కరువు: అనుమతి లేని గదుల వల్ల వాహనాలన్నీ రోడ్లపైనే నిలుపుతున్నారు, ఫలితంగా కాలనీలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.**

**నీటి ఎద్దడి, మురుగు సమస్య: అనుమతికి మించి జనాభా పెరగడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోంది.**

**కూల్చివేతలే మార్గం!**

కేవలం నోటీసులతో కాలయాపన చేయకుండా, తక్షణమే అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తులను మరియు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పెంట్ హౌస్‌లను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# తిరువూరు పట్టణంలో హనీ ట్రాపర్ - బ్లాక్ మైలర్ నకిలీ పోలీసు తో!హల్చల్

**- తిరువూరు పోలీసుల అదుపులో నిందితులు!**




**మన మహతి న్యూస్:ఫిబ్రవరి.2తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**

తిరువూరు పట్టణంలో ఒక బ్లాక్ మెయిలర్,హనీ ట్రాపర్ శనివారం అర్ధరాత్రి సమయంలో ఫోన్ ద్వారా ఒక విటుడును అమ్మాయి ఉందంటూ వలపు వలవేసి ఇంటికి రప్పించుకొని వాడి ఇరువురు ఏకాంతంగా ఉన్న సమయంలో ఒక నకిలీ పోలీసును ఏర్పాటు చేసుకొని పక్కా ప్లాన్ తో బ్లాక్ మెయిలింగ్ చేసి నేను పోలీసును అంటూ ఆ విటుడను విచక్షణ రహితముగా భౌతికంగా దాడి చేయించి తన వద్ద ఉన్న నగదు ఇతర వస్తువులు అందిని కాడికి దోచుకున్నట్లు ఆ విటుడు బాధితుడు ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక పోలీస్ వారు ఆ హనీ ట్రాపర్ బ్లాక్ మెయిలర్ ఇంటిపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం

ఈ బ్లాక్ మెయిలర్ పై గతంలో కూడా ఎన్నో కేసులు ఉన్నాయని గత సంవత్సరం కూడా ఏమి చేస్తున్న బ్లాక్ మెయిల్ అని ట్రాప్లను జర్నలిస్టుగా పత్రికల్లో ప్రచూరించినందుకుగాను ప్రచూరించినందుకుగాను గత వైసిపి ప్రభుత్వంలో వైసీపీ నాయకుల సహకారంతో పోలీస్ అండదండలతో జర్నలిస్టు ఇంటిపైకి వెళ్లి దాడి చేసి జర్నలిస్టు పై కూడా దాడి చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు. బైండ్ వార్ చేసిన నేపథ్యంలో కూడా బైండ్ వార్ ను ఉల్లంఘించిన సందర్భాల్లో కూడా కొంతమంది అధికారులు ఈ కేసును పక్కదావ పట్టించి ముసుగు వేసిన సందర్భాలు లేకపోలేదు

గతంలో ఈ హనీ ట్రాపర్ ను పోలీసు వారు గ్రామ బహిష్కరణ విధించిన నేపథ్యం కూడా లేకపోలేదు. గతంలో కూడా కొంతమంది గ్యాంగ్ ఏసుకొని ఇదే సిచువేషన్ లో లక్షలు వసూలు చేసిన సందర్భలు లేకపోలేదని ఆరోపణలు ఉన్నాయి ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలని ఆ ఏరియా ప్రజలు కోరుతున్నారు. ఇంకా ఈ గ్యాంగ్ లో ఎంత మంది ఉన్నారో తిరువూరు పోలీస్ అధికారులు పరిశీలన చేసి ఇటువంటి బ్లాక్ మెయిలర్ హనీ ట్రాపర్లకు పీడీ యాక్ట్ విధించాలని కొంతమంది బాధ్యతలు కోరుతున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# హేమాద్రి గిరిపై భక్తి ప్రవాహం.. వైభవంగా స్వామివారి గిరి ప్రదక్షిణ!

**- మాఘ పౌర్ణమి వేళ గోవింద నామస్మరణతో మారుమ్రోగిన దయారా గుట్ట**

**- పాల్గొన్న కీసర సీఐ ఆంజనేయులు, ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి**








**మన మహతి / మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ రాంపల్లి దాయర , ఫిబ్రవరి 01** రాంపల్లి దయారా వెంకులోని గుట్టపై వెలసిన శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మాఘ పౌర్ణమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. పౌర్ణమి పర్వదినం సందర్భంగా స్వామివారికి నిర్వహించిన గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు. వేద పండితులు ఆదిత్య శర్మ, ఆంజనేయ శర్మ, శ్రీనివాస్ శర్మ లు మార్గదర్శకత్వంలో, శాస్త్రోక్తంగా నిర్ణయించిన ముహూర్తానికి ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది.ఆధ్యాత్మిక శోభలో 'గిరి'.. పల్లకిలో స్వామివారుఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిలో ఉంచి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. స్థానిక కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ఆంజనేయులు ఈ వేడుకలో పాల్గొని స్వామివారిని పల్లకిలో మోస్తూ భక్తిని చాటుకున్నారు. భక్తుల కోలాటాలు, భజనలు, ఆధ్యాత్మిక గీతాల నడుమ స్వామివారి నామస్మరణతో కొండ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ గిరి ప్రదక్షిణలో రాంపల్లి దయారా గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ: చైర్మన్ హనుమంత్ రెడ్డిఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాఘ పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేయడం వల్ల స్వామివారి పరిపూర్ణ ఆశీస్సులు లభిస్తాయని వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం ఇకపై ప్రతి మాసం పౌర్ణమి రోజున ఉదయం 5:00 గంటలకు గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుణ్యఫలాన్ని పొందాలని కోరారు. ఆలయ పునర్నిర్మాణానికి సహకరిస్తున్న ధర్మదాతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ లు కామసాని బాల్రెడ్డి, గరుగుల మల్లేష్, జాయింట్ సెక్రెటరీ గాడి రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు ద్యాగాల సుధాకర్, వరగంటి నగేష్, బిట్ల గంగ సముద్రం, చొక్కపురం శ్రీరాములు, గురుగుల బాలనర్సింహా, గోక బాలస్వామి తదితరులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

# బిజెపి సీనియర్ కార్యకర్త, గణేష్ ను పరామర్శించిన బిజెపి నాయకులు



**మన మహతి న్యూస్ గార్ల** ప్రమాదం లో తీవ్రంగా గాయపడి, కోలుకుంటున్న బిజెపి సీనియర్ కార్యకర్త, గణేష్ ని తన సతీమణి గంగా తో కలిసి పరామర్శించిన బిజెపి నాయకులు. యువ కార్యకర్తలు పార్టీకి మరియు సమాజానికి ఎంతో అవసరమని , తగు జాగ్రత్తలు తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. పరామర్శించిన వారిలో బయ్యారం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శివ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి,సదాశివపేట, జోగిపేట మున్సిపాలిటీ ల కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు,టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి









**సంగారెడ్డి ఫిబ్రవరి 01 మన మహతి న్యూస్:** సదాశివపేట మున్సిపాలిటీ లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి బిఫారాలు అందజేశారు.అభ్యర్థులు తమ బిఫారాలు సమర్పించేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో రెండు రోజులు ముందుగానే కాంగ్రెస్ అభ్యర్థులకు బిఫారాలు పంపిణీ చేశారు.టీపిసిసి ప్రధాన కార్యదర్శితోపాజి అనంత్ కిషన్ , సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు జార్జ్, సీనియర్ నాయకులు బొంగుల రవి,సంతోష్, కిరణ్ గౌడ్ ల సమక్షం లో నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి మున్సిపాలిటీ బిఫారాలు అందజేశారు. సదాశివపేట మున్సిపాలిటీ కి సంబంధించిన బిఫారాలను సిడిసి ప్రెసిడెంట్, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి లకు అందజేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచన మేరకు జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలను మంత్రి వ్యక్తిగత సహాయకుడు హన్మండ్లు కు డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అందజేశారు.


# అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ బైక్ ర్యాలీ

**- అసహనం వ్యక్తం చేసిన లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు**



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు నేతృత్వంలో మాజీ మంత్రి కొత్తగూడెం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు మన తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అక్రమ సిట్ విచారణ ను రద్దు చేయాలని సిట్ విచారణకు వ్యతిరేకంగా బి ఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండలం అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీకి వెళ్తుండగా లక్ష్మీదేవి పల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగినది ఈ యొక్క అరెస్టులను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఈ ప్రభుత్వ మొండి వైఖరి పట్ల పూర్తి అసహనం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు పాషా, ప్రశాంతినగర్ ఉపసర్పంచ్ ఎర్రబడి శ్రీను, మాజీ సర్పంచులు కోరమ్ చంద్రశేఖర్, తాడూరి రజాక్, బి ఆర్ఎస్ నాయకులు పొదిలి వెంకటాచలం ( చిన్న), తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమలేఖ రాసా.. అందుకుంటవా?



సినిమాల్లో తప్ప లవ్ లెటర్లు ఎలా వుంటాయో నాకు చాలా రోజుల వరకూ తెలియదు. మా నాన్నకు ఊరిలో ఉన్న మంచి పేరుకో, మేము మగపిల్లలతో ఎక్కువ చనువుగా ఉండకపోవడంతోనో, మరెందుకో తెలియదు గానీ, మాకెప్పుడూ ప్రేమలేఖలు రాలేదు. మా క్లాస్‌మేట్స్‌లో కూడా ఎవరికీ ప్రేమలేఖలు వచ్చిన దాఖలాలు లేవు.

మేము చూసిన కొన్ని సినిమాల్లో హీరోయిన్‌కి ప్రేమలేఖ ఎవరైనా ఇస్తే.. వెంటనే పరపరా చింపి ఇచ్చినవాడి ముఖాన్నే ముక్కలు చేసి విసవిసా నడిచి పోవడమో, అతని చెంప చెళ్లుమనిపించడమో, ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చేయడమో జరిగేది. అందుకని ప్రేమలేఖ అంటే అదేదో చాలా తప్పు విషయం అన్న ముద్ర పడిపోయింది. మరికొన్నేళ్లకు చలం 'ప్రేమలేఖలు' పుస్తకం చదివాకనే 'ప్రేమలేఖలు ఇంత బాగా కూడా రాయొచ్చా? వాటికి ఇట్లా సాహిత్య విలువ కూడా వుందా?' అనే భావన కలిగింది.ఇంతకూ విషయమేమిటంటే మా అక్క వాళ్ల క్లాసులో వెంకటేశ్వర్లు అనే పిల్లగాడు వుండేవాడు. అతడు తెలివైన విద్యార్థి. టెంత్ అయిపోగానే ఇంటర్ కోసం వరంగల్‌లో కాలేజీలో చేరాడు. అతనో ప్రేమలేఖ రాశాడు. ఎవరికో కాదు, మా కజిన్‌కే! మా ఇద్దరు కజిన్స్ నా కంటే పెద్దవాళ్లే అయినా, నా తరువాత క్లాసులో వుండేవారు. అందులో సరళక్క చాలా ఆకర్షణీయంగా, ఉత్సాహంగా వుండేది. అందరితోనూ హుషారుగా మాట్లాడుతూ వుండేది. వాళ్ల మేనమామల్లో ఇద్దరు హైదరాబాదులో వుండడం వల్ల తను సెలవుల్లో హైదరాబాదుకు వెళ్లేది.నేను ఇంటర్ లో చేరిన కొత్తలో ఓసారి సరళక్క హైదరాబాదులో నేనున్న యింటికి వచ్చింది. నాయనమ్మ ముందే నాతో 'రేపు సెలవే కదా, మా మామయ్య వాళ్లింటికి రావే రమా!' అని 'రేపు పంపించండి నాయనమ్మా!' అనడిగింది. 'దానిష్టం' అన్నది నాయనమ్మ. మొత్తానికి నేను వెళ్లిన కొద్దిసేపటికి సరళక్క నాతో 'మనం పబ్లిక్ గార్డెన్‌ల జూ పార్క్‌కు పోదామనే?' అనడిగింది. 'ఎందుకు?' అన్నాను నేను. కాస్సేపటికి 'నాకొక ఉత్తరం ఒచ్చిందే!' అని చాలాసేపు తటపటాయించి ఉత్తరం చూడమని నాకిచ్చింది. అది ఇలా ఉంది.'మై డియర్! నేను హైదరాబాదుకు వచ్చాను. మనం ఎక్కడో ఒక దగ్గర కలుసుకుని మాట్లాడుకోవాలి కదా! నువ్వు పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జూ పార్క్ దగ్గరికి వచ్చే ఆదివారం మూడింటికి వస్తే మాట్లాడుకోవచ్చు. నువ్వు మీ ఇంటికి ఏవైనా పంపించాలంటే అక్కడికి తీసుకొస్తే నేను తీసుకపోయి ఇవ్వగలను. నీ ఫోటో చాలా బాగుంది. నువ్వు నవ్వుతుంటే శానా అందంగా వున్నావు. ఇంకా ఎన్నో మాట్లాడేవి వున్నాయి. మరి పింక్ డ్రెస్సు గానీ, బ్లూ డ్రెస్సు గానీ ఏసుకొని రా. ఎదురు చూస్తుంటా. తప్పక రావాలి.– ఇట్లు వెంకట్.'

వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఎహె! నేనెందుకిస్త? మా తమ్ముడు గిన ఇచ్చిండు గావొచ్చు!' అన్నది. ఆ తమ్ముడయినా ఎందుకు ఇవ్వాలో నాకేమీ అర్థం కాలేదు.'మరి నువ్వు ఫొటోల మస్తు అందంగ ఉన్నవని రాసిండు గద! నీ ఫోటో ఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు దిగుతం గదా! అవ్వి నవ్వుకుంటు ఎందుకు దిగుతం? అందరికి ప్రభాకర్ ఫొటో స్టూడియో వెంకట నారాయణ ఒక్క తీరుగనే మొకమంత ముడుచుకున్నట్టు తీస్తడు గద! ఇది వేరే ఫొటోనా' అని కూడా అడిగాను. 'ఎమో! నా ఫోటో ఎట్ల పొయ్యిందో గూడ తెలుస్త లేదు' అంది.'మరేం జేస్తవు ఇప్పుడు? పబ్లిక్ గార్డెన్‌కు పోతవా?' అన్నాను. 'కాదే! నాకస్సలు ఏం జెయ్యాల్నో అర్థమయిత లేదు. మనిద్దరం పొయ్యి గాయినకు జెప్దామా! గిట్ల లెటర్లు రాయొద్దని! మా ఇంట్ల తెలిస్తే తిడ్తరని!'

వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఎహె! నేనెందుకిస్త? మా తమ్ముడు గిన ఇచ్చిండు గావొచ్చు!' అన్నది. ఆ తమ్ముడయినా ఎందుకు ఇవ్వాలో నాకేమీ అర్థం కాలేదు.'మరి నువ్వు ఫొటోల మస్తు అందంగ ఉన్నవని రాసిండు గద! నీ ఫోటో ఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు దిగుతం గదా! అవ్వి 'గా దానికి అక్కడిదాంకా పొయ్యి చెప్పుడు ఎందుకు? పోకుంటె అయిపాయె! చూసి చూసి ఎళ్లిపోతడు''కాదే, అడ్రెస్సు పట్టుకోని ఇంటికొస్తె ఎట్ల? మా మామయ్య, అత్తయ్య, అందరుంటరు. నాకు భయమైతుందే!' 'ఒస్తే చెప్పొచ్చు.. ఇట్ల ఇంటికి రావొద్దని, లేకపోతె మీ మామయ్య తోనే చెప్పియ్యొచ్చు''అంతేనంటవా.? ఎమోనే.. నీకున్నంత ధైర్యం నాకు లేదు.' 'సరే గాని, నువ్వేమనుకుంటున్నవు?' అన్నాను. 'నీకు ఇష్టమేనా? ఇంట్రెస్టుందా?' అని అడగడం అప్పట్లో తెలియదు.'ఛీ ఛీ! నేనేం అనుకుంట! నాకసలు బాగ కోపమొస్తుంది' అంటూ మళ్లీ తనే 'రమా! నాకొక హెల్ప్ చేస్తవానే ప్లీజ్!' అడిగింది. చెప్పమన్నాను. 'పెదనాయనకు ఈ సంగతి చెబ్దామానే! మా నానకయితె కోపమొస్తది. పెదనాయిన ఏమనడు.వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఎహె! నేనెందుకిస్త? మా తమ్ముడు గిన ఇచ్చిండు గావొచ్చు!' అన్నది. ఆ తమ్ముడయినా ఎందుకు ఇవ్వాలో నాకేమీ అర్థం కాలేదు.'మరి నువ్వు ఫొటోల మస్తు అందంగ ఉన్నవని రాసిండు గద! నీ ఫోటో ఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు దిగుతం గదా! అవ్వి నవ్వుకుంటు ఎందుకు దిగుతం? అందరికి ప్రభాకర్ ఫొటో స్టూడియో వెంకట నారాయణ ఒక్క తీరుగనే మొకమంత ముడుచుకున్నట్టు తీస్తడు గద! ఇది వేరే ఫొటోనా' అని కూడా అడిగాను. 'ఎమో! నా ఫోటో ఎట్ల పొయ్యిందో గూడ తెలుస్త లేదు' అంది.'మరేం జేస్తవు ఇప్పుడు? పబ్లిక్ గార్డెన్‌కు పోతవా?' అన్నాను. 'కాదే! నాకస్సలు ఏం జెయ్యాల్నో అర్థమయిత లేదు. మనిద్దరం పొయ్యి గాయినకు జెప్దామా! గిట్ల లెటర్లు రాయొద్దని! మా ఇంట్ల తెలిస్తే తిడ్తరని!' వెంకటేశ్వర్లును పిలిపిచ్చి మందలిస్తడు. ఈ లొల్లి వుండదు. అయితే, లెటర్ నాకొచ్చిందని కాకుండ నీకొచ్చిందని చెబ్దాం. సరేనా!' అంది. పెదనాయన అంటే మా నాన్న. 'సరే..మా నానకే చెప్పుదాం తియ్యి, నువ్వు పరేషాన్ గాకు. నాకు ఒచ్చిందని చెప్పుడు ఎందుకు? నీకు లెటర్ ఒచ్చిందంటే మటుకు నాన అడుగడా!మళ్ల ఊరికి పోయినపుడు చెబ్దాం' అన్నాను. వెంకటేశ్వర్లు ఎందుకు సరళక్క విషయంలో ఇంత చొరవ చేశాడో, ఒక్క ఉత్తరానికే తను ఎందుకు ఇంత భయపడుతోందో అర్థం కాలేదు నాకు. 'అహ.. అట్ల గాదులే! నా పేరు బయిటికి రావొద్దని!' అన్నది. మన తప్పే లేనప్పుడు భయపడ్డం ఎందుకు అనిపించింది. అయినా మా నాన్న అతన్ని పిలిచి 'అట్లా ఉత్తరాలు రాయొద్దు, తప్పు' అని చెబుతాడు, అంతే! అనుకున్నాను. కానీ, ఆ విషయం అంత చిన్నగా పోలేదని తరువాత తెలిసింది.

# కక్ష సాధింపు రాజకీయాలు మానుకో రేవంత్ రెడ్డి

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.





**సంగారెడ్డి, ఫిబ్రవరి 01,మన మహతి న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారికి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ "కేసీఆర్ గారిని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే" అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే ఈ సిట్ నోటీసులు జారీ చేసిందని తీవ్రంగా ఖండించారు.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల కండువాలతో ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ "రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు--బిఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.చింత ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ గారు తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్‌కు గుర్తింపు ఉందని, ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ గారికి 60 లక్షల మంది కార్యకర్తల మద్దతుతో పాటు నాలుగు కోట్ల మంది ప్రజల ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయంగా రేవంత్ రెడ్డి బొంద పెడితే పాతాళానికి వెళ్లడం ఖాయమని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ మూర్ఖమైన రాజకీయ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఇది చట్టపరమైన విచారణ కాదని, పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని అన్నారు."అధికారం శాశ్వతం కాదు అహంకారం అంతకంటే శాశ్వతం కాదు. మీలాంటి ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు" అంటూ రేవంత్ రెడ్డిపై చింత ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సింగరేణి, సోలార్ టెండర్లు, ఇతర అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ నోటీసుల డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.ఆరు గ్యారెంటీల అమలు చేతకాక, ప్రజల కడుపు నింపలేక అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ ఎచీ+రూ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, డా. శ్రీహరి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, షేక్ రషీద్, మల్ల గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంపలగూడెం తోటములలో ఘనముగా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ జన్మదిన వేడుకలు

**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి. 2 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**

గంపలగూడెం(మ),తోట మూలలో జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టీడీపీ నేతలు కేకును కట్ చేసి అనురాధకి పుట్టినరోజు ుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ నేతలుగద్దె అనురాధ గతంలో జడ్పిటిసిగా అనేక సేవలు చేశారని ఇప్పుడు జిల్లా టిడిపి అధ్యక్షురాలుగా నియమించబడటం సంతోషంగా ఉందని వ్యక్తం చేసిన టీడీపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు,టీడీపీ నాయకులు రేగల్ల వీరారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మానుకొండ రామకృష్ణ ( ఎం ఆర్ కె ),మాజీ జెడ్పిటిసి సభ్యులు దిరిశాల వెంకట కృష్ణారావు, బుచ్చి రామయ్య, వేముల బాలయ్య,తుమ్మూరు అప్పిరెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలు



# పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన ఎమ్మెల్యే

- కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- ఐకమత్యాన్ని దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకోవాలి

**మన మహతి న్యూస్ చుంచుపల్లి**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని, పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మైనారిటీ చైర్మన్ మహమ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్ జంక్షన్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ..సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా హైకోర్టు ఆదేశాల ప్రకారం కుటుంబ సభ్యులు మాత్రమే జాతరకు వెళ్లాలని పోలీసులు చెప్పినందుకే డ్యూటీలో ఉన్న అధికారులపై ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు.జిల్లా పోలీసు అధికారి సీపీ అల పై "తుర్కోడు" అంటూ ముస్లిం సమాజాన్ని కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. గతంలో కూడా కౌశిక్ రెడ్డి నేర చరిత్ర ఉందని, ప్రజలను మోసం చేసి గెలిచారని విమర్శించారుఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా, కొత్తగూడెం టౌన్ కన్వీనర్ గౌస్ మొయినుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సురేష్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కాజా బాక్స్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫక్రుద్దీన్, ఖలీల్, ఆరిఫ్ ఖాన్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.




# తిరువూరు పట్టణంలో వెంకటచల స్వామి కళ్యాణ మహోత్సవం లో మొదటి రోజు తిరణాలు

**మన మహతి న్యూస్:ఫిబ్రవరి.2 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**

తిరువూరు పట్టణంలో వెంకటాచల స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మొదటి రోజు తిరునాళ్లు ప్రారంభం
ఈ సందర్భంగా400.సంవత్సరాల చరిత్ర కలిగిన వెంకటాచల స్వామి కళ్యాణం ఘట్టానికి అన్ని ఏర్పాట్లు పూర్తి.
పట్టణంలోని వెంకటాచల స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగిందనిదేవస్థానం చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు మరియు పాలకమండలి సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు.సీఐ నాలుగురు ఎస్సైలతో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చినట్లు తెలిపారు.





# బడ్జెట్ 2026 స్వీట్ కాకుండా పెరుగు చక్కెర ఎందుకు తినిపించినట్లు?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** పార్లమెంట్‌లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టనున్నారు. ఉదయం పార్లమెంట్‌కు వెళ్లే ముందు రాష్ట్రపతి భవన్‌కు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెళ్లారు. బడ్జెట్ పత్రాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేంద్రమంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పెరుగుతో పంచదార(దహి-చీనీ) కలిపి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్రపతి ముర్ము స్వయంగా తినిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే పార్లమెంట్‌లో బడ్జెట్ పత్రాలు సమర్పించే ముందు రాష్ట్రపతి భవన్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి వెళ్లడం.. వారికి రాష్ట్రపతి స్వీట్ తినిపించడం దశాబ్దాలుగా ఆనవాయితీగా కొనసాగుతూ వస్తోంది. కానీ ఈసారి మాత్రం నిర్మలా సీతారామన్‌కు రాష్ట్రపతి పంచదార కలిపిన పెరుగు తినిపించడం వెనుక ఏమైనా ఆంతర్యం ఉందా? అంటే ఉందనే చెప్పాలి. ఎందుకంటే.. పెరుగు, చక్కెర రెండు శ్రీ మహాలక్ష్మీదేవికి ప్రతిరూపాలే. ఇంకా చెప్పాలంటే.. శుభకార్యాలు చేపట్టే సమయంలో కానీ.. మంచి విషయాలు విన్న సందర్భంలోనూ




తీపి పదార్థాలను తినిపిస్తారు. అంటే అదృష్టం కలగాలని.. శుభం జరగాలని ఆశీస్సులు అందిస్తూ వీటిని తినిపిస్తుంటారు. పెరుగు.. మహాలక్ష్మీకి ప్రతిరూపంగా భావిస్తారు. పెరుగు తెలుపు వర్ణంలో ఉంటుంది. ఇది సాత్వికతకు, లక్ష్మీదేవి అనుగ్రహానికి సంకేతంగా భావిస్తారు. పెరుగు.. పాల నుంచి వస్తుంది. పాలు లక్ష్మీదేవి స్థిర నివాసంతో పాటు సంపదను సూచిస్తుంది. లక్ష్మీ పూజలో పెరుగును నైవేద్యంగా సమర్పించడం అనవాయితీగా వస్తోన్న సంగతి తెలిసిందే. చక్కెర.. చెరకుగడ నుంచి వస్తుంది. తీపి, వ్యవసాయ అభివృద్ధి, సమృద్ధికి చెరకుగడ ప్రతీకగా నిలుస్తోంది. ఇంకా చెప్పాలంటే.. లక్ష్మీదేవికి గుర్తుగా చెరకుగడను సూచిస్తారు.అంటే అష్టలక్ష్మిల్లో ఒకరైన ధాన్యలక్ష్మి చేతిలో చెరకుగడ ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. అంటే.. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. అలాంటి దేశంలో వ్యవసాయం, దానిపై ఆధారపడిన అన్ని రంగాలతో పాటు పాడి పరిశ్రమ స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో చక్కెరతో పెరుగును కలిపి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తినిపించడం వెనుక ఉద్దేశమని చెబుతున్నారు.మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్న సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్‌ను కేంద్ర మంత్రిగా నిర్మలా సీతారామన్ ఈ రోజు ప్రవేశపెడుతున్నారు. ఒక మహిళగా నిర్మలా సీతారామన్ అరుదైన రికార్డు సృష్టించారు. ఇదే వేగంతో.. ఇదే ఉత్సాహంతో.. దేశ పురోగతిలో కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షిస్తూ.. రాష్ట్రపతి ఈ పదార్థాలను తినిపించినట్లు భావించవచ్చు.

# విద్యారంగం: దేశవ్యాప్తంగా జిల్లాకొక బాలికల హాస్టల్- ఐదు యూనివర్సిటీ టౌన్‌షిప్‌లు ఏర్పాటు: బడ్జెట్‌లో నిర్మల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలికల వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్స్ కేంద్రాలకు సమీపంలో 5 విశ్వవిద్యాలయ టౌన్‌షిప్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. టౌన్‌షిప్‌లలో నివాస సౌకర్యాలు, పరిశోధన మౌలిక సదుపాయాలతో పాటు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఉంటాయి. దేశవ్యాప్తంగా 15,000 కంటే ఎక్కువ పాఠశాలల్లో కంటెంట్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌కు మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు."జిల్లాకో హాస్టల్ ఉన్నత విద్యను అభ్యసించే అమ్మాయిలకు, యువతులకు సురక్షితమైన, అందుబాటులో ఉండే వసతిని నిర్ధరించడంలో సహాయపడతాయి. తద్వారా అధునాతన శాస్త్రీయ విభాగాలలో విద్యార్థుల నమోదు మెరుగుపడుతుంది"- నిర్మల, ఆర్థిక మంత్రిభారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్ ఏర్పాటుపశువైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు రుణ- సంబంధిత మూలధన సబ్సిడీ మద్దతు పథకాన్ని ఆమె ప్రకటించారు. గుజరాత్ జామ్‌నగర్‌లోని ఆయుష్ ఫార్మసీలు, ఔషధ పరీక్ష ప్రయోగశాలలు, ఔనా సంప్రదాయ వైద్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. వెయ్యి కంటే ఎక్కువ గుర్తింపు పొందిన భారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు




చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం సహాయక పరికరాల ఉత్పత్తిని పెంచడానికి ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నిధులు కేటాయించనున్నట్లు ప్రతిపాదించారు."ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్ కారిడార్ల సమీపంలోని 5 విశ్వవిద్యాలయాల టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడంలో మా ప్రభుత్వం రాష్ట్రాలకు మద్దతు ఇస్తుంది. అనేక విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధన సంస్థలు, నైపుణ్య కేంద్రాలు, రెసిడెన్షియల్ సముదాయాలను ఈ ప్రణాళికాబద్ధమైన టౌన్‌షిప్‌లు నిర్వహిస్తాయి. ఉన్నత విద్యకు సంబంధించి స్టెమ్ సంస్థలలో ఎక్కువ గంటలు అధ్యయనం చేయడం, ప్రయోగశాలల్లో పని చేయడం వల్ల విద్యార్థినులకు సవాళ్లు ఎదురవుతాయి. అందుకే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్, క్యాపిటల్ సపోర్ట్ ద్వారా ప్రతి జిల్లాలో ఒక బాలికల హాస్టల్ ఏర్పాటు చేయబడుతుంది"
- నిర్మలాసీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రివికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించి చర్యలువిద్య నుంచి ఉపాధి, వ్యవస్థాపకత వరకు అనే స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయనున్నామని, వికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేయనుందని ఆర్థికమంత్రి తెలిపారు. కృత్రిమమేధతో పాటు మద్దతిచ్చేందుకు నిధులు కేటాయించనున్నట్లు నిర్మల తెలిపారు. ప్రతిపాదిత కమిటీ ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదక శక్తిగా సేవల రంగంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేస్తుందని నిర్మల అన్నారు.యువ భారత్ ఆకాంక్షలను నెరవేర్చడానికి స్పష్టమైన మార్గాన్ని అందించడం భారతదేశం ఆకాంక్షలను నెరవేర్చేందుకు చర్యలను అందించడానికి, ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదకంగా సేవల పవర్?తో కూడిన సంస్థల స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను" అని ఆమె చెప్పారు.కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు"కృత్రిమ మేధస్సుతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు. రైతులు, మహిళలు, యువత, దివ్యాంగులతో సహా ప్రజలందరికీ కొత్త అవకాశాలను పొందేందుకు వీలుగా సాంకేతికతను స్వీకరించడం కోసం ఏఐ మిషన్, నేషనల్ క్వాంటం మిషన్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫండ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ ఇనోవేషన్ ఫండ్‌ల ద్వారా కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది" అని నిర్మల తెలిపారు.

# బడ్జెట్ 2026: 'ఖేలో ఇండియా మిషన్'కు కేంద్రం శ్రీకారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** బడ్జెట్ 2026లో భారతదేశాన్ని క్రీడా రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఓ కీలక ప్రకటన చేశారు. పదేళ్లలో భారత క్రీడారంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో 'ఖేలో ఇండియా మిషన్'ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. క్రీడలను కేవలం పతకాల వరకే పరిమితం చేయకుండా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక వృద్ధికి కీలక రంగంగా తీర్చిదిద్దడమే ఈ మిషన్ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.'ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా క్రీడా ప్రతిభను వ్యవస్థబద్ధంగా పెంపొందించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. దానిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే పదేళ్లలో క్రీడారంగాన్ని పూర్తిగా మార్చే 'ఖేలో ఇండియా మిషన్'ను ప్రారంభిస్తున్నాం' అని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఖేలో ఇండియా మిషన్ ద్వారా అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు కేంద్ర




ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది.2030, 2036 లక్ష్యంగా వ్యూహాత్మక అడుగు2030లో అహ్మదాబాద్ వేదికగా జరిగే 100వ కామన్వెల్త్ గేమ్స్, అలాగే 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయానికి ప్రాధాన్యం సంతరించుకుంది. పదేళ్ల దీర్ఘకాలిక ప్రణాళికతో క్రీడలలో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. 'ఖేలో ఇండియా'ను జాతీయ గుర్తింపులో భాగంగా మార్చడమే లక్ష్యంగా ముందుకెళ్తోంది.ఖేలో ఇండియా - ప్రయాణంయువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2016--17లో రూపొందించిన ఈ ఖేలో ఇండియా.. 2018 జనవరిలో తొలి ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్‌తో అధికారికంగా ప్రారంభమైంది. ప్రారంభంలో ఒక్క ఈవెంట్‌కే పరిమితమైన ఈ కార్యక్రమం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పునరుజ్జీవింపజేసే ఉద్యమంగా మారింది. అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభను గుర్తించి, శిక్షణ, మౌలిక వసతులు, ఆర్థిక సహకారం అందించడం ద్వారా ఖేలో ఇండియా ఇప్పటికే వేలాది మంది యువ క్రీడాకారులకు దారి చూపింది. ఇప్పుడు అదే కార్యక్రమాన్ని 'ఖేలో ఇండియా మిషన్'గా విస్తరించడంతో భారత క్రీడారంగంలో కొత్త యుగానికి నాంది పడినట్టేనని క్రీడావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అబద్ధాల కుప్ప, బెంగాల్‌కు ఒక్క పైసా విదల్చలేదు. మమతా బెనర్జీ

**న్యూఢిల్లీ:** కేంద్ర బడ్జెట్-2026పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టించిందని, బెంగాల్‌కు రావాల్సిన నిధుల వాటాను నిలిపివేసిందని అన్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనాలు చేకూర్చడానికి బదులుగా కొత్త ఆర్థిక కారిడార్ల పేరుతో పచ్చి అబద్ధాలు చెబుతోందని, మాటల గారడీకి పాల్పడిందని తప్పుపట్టారు.బడ్జెట్‌లో కేంద్రం ప్రస్తావించిన ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటికే చేపట్టామని, మూడు కారిడార్లంటూ కేంద్రం చెబుతున్నవన్నీ అబద్ధాలేనని అన్నారు. పురులియాలో జంగల్ మహల్ జంగల్ సుందరి ప్రాజెక్టును మమతా బెనర్జీ ప్రస్తావిస్తూ, కేంద్రం నుంచి సపోర్ట్ లేకుండానే



ఈ ఎకనామిక్ కారిడార్‌ను రూ.72,000 కోట్ల పెట్టుబడితో ప్లాన్ చేశామని తెలిపారు.రూ.2 లక్షల కోట్లకు పైగా బకాయిలుబెంగాల్ నుంచి పెద్దమొత్తంలో పన్నులను కేంద్రం వసూలూ చేస్తూ రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయడంలో మాత్రం విఫలమైందని టీఎంసీ అధినేత్రి ఆరోపించారు. 'బెంగాల్‌కు వాళ్లు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. జీఎస్‌టీ అంటూ వాళ్లు మా సొమ్ములు తీసుకుంటూ మాకు డబ్బులు ఇస్తున్నట్టుగా చాలా పెద్ద మాటలు చెబుతున్నారు. అది ముమ్మాటికీ మా సొమ్మే' అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పశ్చిమ బెంగాల్‌కు రూ.2 లక్షల కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉన్నాయని, తమకు న్యాయబద్ధంగా రావాల్సిన నిధులను కేంద్రం నిలిపివేసిందని చెప్పారు. దేశ ఆర్థిక, రాజ్యాంగబద్ధ, సమాఖ్య వ్యవస్థను కేంద్రం ధ్వంసం చేస్తోందని, ఈ రకంగా ప్రభుత్వాన్ని నడిపే నైతిక అధికారాన్ని కేంద్రం కోల్పోయిందని మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు.ల

# ఇదొక నిస్సారమైన బడ్జెట్- ఆర్భాటమే తప్ప ఏమీ లేదు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా నిస్తేజంగా ఉందని, ఆసక్తికరంగా లేదని విమర్శించింది. బడ్జెట్‌కు ముందు భారీ హైప్ సృష్టించారని, కానీ అందులో విషయం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగంపై మండిపడ్డారు. బడ్జెట్ ప్రసంగంలో పారదర్శకత లోపించిందని జైరాం రమేశ్ ఆరోపించారు. కీలకమైన పథకాలకు, కార్యక్రమాలకు నిధులు ఎంత కేటాయించారో చెప్పలేదని విమర్శించారు. 90 నిమిషాల ప్రసంగం తర్వాత చూస్తే, బడ్జెట్ అంచనాలను అందుకోవడంలో ఘోరంగా విఫలమైందని స్పష్టమవుతోందన్నారు. పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉందన్నారు.అంతా డొల్ల, అంకెల గారడీజైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా బడ్జెట్ తీరును ఎండగట్టారు.



"బడ్జెట్ పత్రాలను పూర్తిగా చదవాల్సి ఉంది. కానీ మంత్రి చదివిన 90 నిమిషాల ప్రసంగం వింటేనే అర్థమైపోయింది. ఈ బడ్జెట్ అంచనాలను అందుకోవడంలో ఘోరంగా విఫలమైంది. దీనిపై చేసిన ప్రచారం అంతా ఉత్తిదే అని తేలిపోయింది. ప్రసంగంలో ఎక్కడా పారదర్శకత లేదు. కీలకమైన సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు ఎంత డబ్బు కేటాయించారో ప్రజలకు చెప్పలేదు. కేవలం అంకెల గారడీతో మభ్యపెట్టే ప్రయత్నం చేశారు" అని జైరాం రమేశ్ విమర్శించారు.కేరళకు మొండిచేయికాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ కూడా బడ్జెట్‌పై పెదవి విరిచారు. ఆయన తన సొంత రాష్ట్రం కేరళకు జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపారు. "బడ్జెట్ ప్రసంగంలో వివరాలు చాలా తక్కువగా ఉన్నాయి. కేవలం 3-4 హెడ్ లైన్స్ మాత్రమే వినిపించాయి తప్ప లోతు లేదు. మేము కేరళకు 'ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద' వస్తుందని ఆశించాం. ఆయుర్వేదానికి కేరళ పుట్టినిల్లు. మాకు ఆ సంప్రదాయం ఉంది. కానీ బడ్జెట్‌లో ఆ ఊసే లేదు. మత్స్యకారులు, కొబ్బరి గురించి ప్రస్తావించారు కానీ, కేరళ పేరు మాత్రం చెప్పలేదు. అది మాకే ఇస్తారో లేదో తెలియదు" అని థరూర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# 2026 దేశ రక్షణకు అత్యంత ప్రాధాన్యత రూ.7.85 లక్షల కోట్ల బడ్జెట్


**న్యూఢిల్లీ:** దేశ రక్షణ కోసం కేంద్ర బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్, ఉగ్రవాద బెదిరింపులు, రక్షణ వ్యయంలో పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ రెండో అతి పెద్ద నిధులు కేటాయించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను రక్షణ మంత్రిత్వ శాఖకు రూ. 7.85 లక్షల కోట్ల బడ్జెట్ మంజూరు చేశారు. ఈ




పెరిగిన మొత్తం జీడీపీలో 11 శాతానికి సమానం. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ. 6.81 లక్షల కోట్ల కంటే ఇది ఎనిమిది శాతం ఎక్కువ.కాగా, రఫేల్ యుద్ధ విమానాలు, జలాంతరాములు, మానవరహిత వైమానిక వాహనాల కాంట్రాక్టుల వంటి అనేక ప్రధాన ప్రాజెక్టులు రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రక్షణ దళాల ఆధునీకరణ కోసం రూ. 2.19 లక్షల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్ కంటే ఇది 21.84 శాతం అధికం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ మంత్రిత్వ శాఖ మూలధన వ్యయం కోసం రూ.1.8 లక్షల కోట్లు.మరోవైపు మూలధనంలో విమానాలు, ఏరో ఇంజిన్‌ల కోసం రూ. 63,733 కోట్లు కేటాయించారు. రక్షణ సేవల (రెవెన్యూ) కోసం బడ్జెట్ కేటాయింపును అదనంగా 17.24 శాతం పెంచారు. నిర్వహణ, మందుగుండు సామగ్రి, ఇంధనం, మరమ్మతులు మొదలైన ఖర్చులు, సహాయక సిబ్బంది జీతాలతో సహా రోజువారీ కార్యకలాపాల కోసం ఈ నిధులు వినియోగిస్తారు. పెన్షన్ల కేటాయింపును 6.53 శాతం పెంచి రూ. 1.71 లక్షల కోట్లకు చేర్చారు.కాగా, రక్షణ రంగంలోని యూనిట్ల ద్వారా నిర్వహణ, మరమ్మత్తు లేదా సమగ్ర పునరుద్ధరణ అవసరాల కోసం ఉపయోగించే విమానాల భాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మాఫీ చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

# ఎన్నారైలకు బడ్జెట్ బూస్ట్: భారత మార్కెట్లలో పెరగనున్న పెట్టుబడులు


- **విదేశాల్లో ఉంటున్న భారతీయులకు గుడ్‌న్యూస్**
- **భారత్ స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడుల పరిమితి పెంపు**
- **మూలధన వ్యయం రూ.12.2లక్షల కోట్లకు పెంపు: నిర్మల**
- **5లక్షల జనాభా దాటిన నగరాలపై ప్రత్యేక దృష్టి: నిర్మల**




**న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రవాస భారతీయులకు , ఇంకా దేశ మౌలిక సదుపాయాల రంగానికి సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటనలు చేశారు. ఈ నిర్ణయాలు విదేశాల్లోని భారతీయులను స్వదేశీ మార్కెట్ల వైపు ఆకర్షించడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చేలా ఉన్నాయి.పెట్టుబడి పరిమితి పెంపు:గతంలో భారత కంపెనీల ఈక్విటీల్లో ప్రవాస భారతీయులు లేదా భారత సంతతి వ్యక్తుల పెట్టుబడి పరిమితి 10% ఉండగా, దానిని ఇప్పుడు 24% కి పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. తద్వారా ఎన్నారైలు భారత స్టాక్ మార్కెట్‌లో పెట్టే పెట్టుబడుల పరిమితి పెంపునకు అవకాశం కల్పించారు.సులభతర పెట్టుబడులు:పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (ప్రామీ) ద్వారా లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టే పరిమితిని కూడా 5% నుండి 10%కి పెంచారు. దీనివల్ల విదేశాల నుంచి భారత మార్కెట్లోకి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది.మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12.2 లక్షల కోట్లుదేశ అభివృద్ధికి వెన్నెముకగా నిలిచే మౌలిక సదుపాయాల రంగానికి (×అటత్థురతీబవ్షిబతీవ) ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను మూలధన వ్యయాన్ని (ఝుజూవఇ)రూ. 12.2 లక్షల కోట్లు గా నిర్ణయించారు. ఇది గత ఏడాది (రూ. 11.2 లక్షల కోట్లు) కంటే సుమారు 9% ఎక్కువ. ఈ నిధులను ప్రధానంగా రైల్వేలు, రోడ్లు, హైవేలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం కేటాయించనున్నారు. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్-బెంగళూరు, పూణే-హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా 7 కొత్త హై-స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడం విశేషం.

# వెనిజులా నుంచి ఇండియా ఇంధనం కొనుగోలు చేస్తుంది


**న్యూయార్క్:** ఇరాన్ ముడి చమురుకు బదులుగా.. వెనిజులా నుంచి ఇండియా తన ఇంధనాన్ని కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ఒశీఝుశ్రీ౧ ౧తీబఎజూ) అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంధన వాణిజ్యంలో మార్పులు జరిగే అవకాశాలు ఉన్న సంకేతాన్ని ట్రంప్ వినిపించారు. చమురు ఒప్పందం విషయంలో చైనాను స్వాగతిస్తున్నామని, ఆ దేశంతో డీల్ గొప్పగా ఉంటుందని,



చైనాను స్వాగతిస్తామన్న విషయం తెలిసిందే అని, ఇప్పటికే కొన్ని డీల్స్ చేసుకున్నామని, ఇండియా కూడా వస్తోందని, ఆ దేశం వెనిజులా ఇంధనాన్ని కొనుగోలు చేయనున్నదని ట్రంప్ అన్నారు.ఇరాన్‌కు బదులుగా వెనిజులా నుంచి భారత్ తన ఇంధనాన్ని ఖరీదు చేస్తుందని ట్రంప్ తెలిపారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో ప్రయాణిస్తున్న సమయంలో ఆయన రిపోర్టర్లతో ఈ విషయాన్ని తెలిపారు. ఇప్పటికే డీల్ కుదుర్చుకున్నామని, డీల్ కాన్సెప్ట్ తెలుసు అన్నారు. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి తగ్గినందుకు వల్ల.. వెనిజులా నుంచి ఆయిల్‌ను కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నట్లు భారత ప్రభుత్వం ఇటీవల తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

# బలూచిస్తాన్‌లో 92 మంది మిలిటెంట్లు హతం: పాకిస్థాన్ మిలిటరీ

**న్యూఢిల్లీ:** బలూచిస్తాన్‌ దాడులకు పాల్పడుతున్న మిలిటెంట్లను పాకిస్థాన్ మిలిటరీ ఏరివేస్తున్నది. ఈ నేపథ్యంలో భాగంగా చేపట్టిన ఆపరేషన్‌లో 92 మంది బలూచిస్తానీ మిలిటెంట్లను హతమార్చినట్లు పాకిస్థాన్ మిలిటరీ పేర్కొన్నది. ఈ ఆపరేషన్‌లో 15 మంది సెక్యూర్టీ సిబ్బంది, 18 మంది సాధారణ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు మిలిటరీ వెల్లడించింది. దాడులకు తామే పాల్పడుతున్న గతంలో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించుకున్నది. డజన్ల



సంఖ్యలో సైనికుల్ని చంపినట్లు ఆ సంస్థ ప్రకటించింది. అయితే బలూచిస్తాన్‌లో రెబల్స్, మిలిటరీ మధ్య తీవ్ర స్థాయిలో ఫైరింగ్ జరుగుతున్నది.బలూచిస్తాన్ ప్రావిన్సు రాజధాని క్వెట్టాతో పాటు సమీప నగరాల్లో జరుగుతున్న దాడులకు మిలిటెంట్లే కారణమని పాకిస్థాన్ మిలిటరీ ఆరోపించింది. బలోచిస్తాన్ బోర్డర్ సమీపంలో క్లియరెన్స్ ఆపరేషన్ చేపట్టామని, విజయవంతంగా రెబల్స్ ప్రణాళికలను దెబ్బతీసినట్లు పాక్ మిలిటరీ పేర్కొన్నది. క్వెట్టాలో కీలకమైన బిల్డింగ్‌లు, రోడ్లను సీజ్ చేశారు. మొబైల్ ఫోన్ సర్వీసులను నిలిపివేశారు. ఆపరేషన్ సమయంలో రైళ్ల రాకపోకలను కూడా ఆపేశారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com